చైర్ పర్సన్‌పై అవిశ్వాసానికి తెరలేపుతున్న టీడీపీ...?

- కాసుల కక్కుర్తితో కండువాలు మారుస్తున్న కౌన్సిలర్లు
- పార్టీ మారిన కౌన్సిలర్లపై వేటుకు సిద్ధమవుతున్న వైసీపీ
- అభివృద్ధి వద్దు....అవిశ్వాసం అనే విషపు రాజకీయాలకు బీజం వేయొద్దంటున్న విశ్లేషకులు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: స్థానిక మునిసిపాలిటీలోని చైర్ పర్సన్ కుర్చీని కైవసం చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం తెరలేపిఒదన్న విషయం నియోజక వర్గంలో చర్చనీయాంశంగా మారింది. 2020వ సంవత్సరంలో జరిగిన పురపాలక సంఘ ఎన్నికలలో మున్సిపాలిటీలోని 30 వార్డులలో మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆయన రాజకీయ చాతుర్యంతో ఆరు స్థానాలను ఏకగ్రీవంగాను, 16 స్థానాలలో ప్రత్యక్ష ఎన్నికలలో అభ్యర్థులను గెలిపించి పార్టీకి అందజేశారు. 5,8,14,17,21 టీడీపీ కైవసం చేసుకోగా 1, 6, 20 వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలపొందారు. ఈ తరుణంలో 22 మంది పాలకవర్గ సభ్యులతో అప్పటి శాసనసభ్యులు అలజంగి జోగారావు పార్టీ ఆదేశాల మేరకు బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళ బోను గౌరీశ్వరిని మున్సిపల్ చైర్ పర్సన్ గాను కొండపల్లి రుక్మిణి మొదటి వైస్ చైర్మన్ గాను, రెండవ వైస్ చైర్మన్‌గా ఇందుపూరి గుణేశ్వరరావును నియమించారు. అయితే పాలకవర్గం ఏర్పాటు నుంచి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల వరకు జరిగిన పాలకవర్గ సమావేశాలలో కొన్ని సంఘటనలు మినహా పాలకవర్గ సమావేశాలు సజావుగానే జరిగాయని చెప్పవచ్చు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జరిగిన పాలకవర్గ సమావేశాలలో చైర్ పర్సన్ పదవికి ఆశపడి భంగపడ్డ వైసీపీ పార్టీకి చెందిన సభ్యులే ఈ సమావేశాల నుంచి వాక్ అవుట్ చేస్తుండడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. దీనితో వరుసగా సమావేశాలు వాయిదా పడటంతో అభివృద్ధి కుంటుపడే పరిస్థితి మున్సిపాలిటీలో నెలకొంది. ఇదిలా ఉండగా పాలకవర్గం ప్రారంభమై నాలుగు సంవత్సరాలు కావస్తున్న సందర్భంలో అవిశ్వాసం ప్రవేశపెట్టి చైర్ పర్సన్ కుర్చీని కైవసం చేసుకోవాలన్న తపన కూటమి ప్రభుత్వం పడుతోంది. కాసులకు కక్కుర్తి పడి వైసీపీ పార్టీకి చెందిన ఎనిమిది మంది పాలకవర్గ సభ్యులు కూటమి ప్రభుత్వ గూటికి చేరారన్న ఆరోపణలు పట్టణంలో గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పార్టీ మారిన కౌన్సిలర్లపై వేటు వేసేందుకు రాష్ట్రస్థాయిలో వైసీపీ పార్టీ విప్‌ను జారీ చేసేందుకు సిద్ధమైందన్న సమాచారం కూడా పత్రికల్లో ప్రచురితమైన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం చైర్ పర్సన్‌పై అవిశ్వాసం తీర్మానం చేసినా టిడిపి పార్టీలో గెలిచిన బీసీ మహిళను మాత్రమే చైర్ పర్సన్‌గా ఎన్నుకోవాలని, ఇతర పార్టీ బి ఫాంపై గెలిచిన పాలకవర్గ సభ్యులను చైర్ పర్సన్‌గా ఎన్నుకుంటే వైసిపి పార్టీ విప్ జారీ చేసి వేటు వేస్తే పాలకవర్గమే రద్దయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకుల వాదన జోరుగా వినిపిస్తుంది. ఏది ఏమైనా పార్వతీపురం మున్సిపాలిటీ అవతరించిన నాటి నుంచి నేటి వరకు అవిశ్వాసం అనే విష బీజం ఏ పార్టీ ఇంతవరకు నాట లేదని, కూటమి ప్రభుత్వం పునరాలోచన చేసి అవిశ్వాస బీజాన్ని నాటే విషయాన్ని విరమించుకొని ప్రశాంతమైన పార్వతీపురం పట్టణాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేసేందుకు ముందడుగు వేయాలని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - కొమరాడ: మహిళలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలంటూ ఎంపీడీవో ఎం.మల్లికార్జునరావు అన్నారు. శనివారం కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జి.సుగుణ కుమారి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం నుండి కొమరాడ జంక్షన్ వరకు ఈనెల మార్చి 8వ తేదీన జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం పి.సురేష్ బాబు, సూపర్వైజర్లు శారద, వెలుగు సీసీలు వెంకటరమణ, నాయక్ మంజు అంగన్వాడి కార్యకర్తలు ఈఓఏలు పాల్గొన్నారు.

బాలికలు విద్యావంతులు కావాలి

విశాలాంధ్ర - కురుపాం: బాలికలందరూ విద్యావంతులు కావాలని కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి కె.విజయ గౌరి సూచించారు. మార్చి 1నుండి 8వ తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక కేజీబీవీ స్కూల్ విద్యార్థినిలతో శనివారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో ఆఫీస్ నుంచి రావాడ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎం.రమణమ్మ, ఎంపీడీవో ఉమామహేశ్వరి, కేజీబీవీ ప్రిన్సిపల్ కిరణ్ కుమారి, సూపర్వైజర్స్ భవాని, జానకి, విజయ గౌరి, ప్రసాదరావు, పోషన్ అభియాన్ భాగ్యలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర - కురుపాం: కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శనివారం ఉదయం ఆకస్మిక సందర్శన చేపట్టారు. పరీక్షా ప్రారంభమైన కొద్ది సేపటికే ఆయన కళాశాలకు చేరుకుని పరీక్షా కేంద్రంలో వసతులు, నిర్వహణకు అవసరమైన సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు ఆయన పరిశీలించారు. ప్రిన్సిపాల్ పరీక్షా చీఫ్ లలితను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మొదటి రోజు పరీక్షకు 538మంది హాజరు కావాల్సి ఉండగా 486 మంది హాజరయ్యారని, పరీక్షా డిఓలగా ఎం వెంకటేశ్వరరావు, రాము వ్యవహరించారు.

పోలీసుల విధి విధానాలపై అవగాహన

విశాలాంధ్ర - మక్కువ: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసుల విధి విధానాలపై అవగాహన కల్పించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా శనివారం ఎస్సై ఎం .వెంకటరమణ, సంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ సమక్షంలో విద్యార్థులకు అవగాన కల్పించారు. డాక్టర్ కిరణ్ కుమార్ విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - వీరఘట్టం: మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం సమీపంలో కొట్టుగుమ్మడ గ్రామానికి చెందిన ఉదయాన శివ (27) శనివారం ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. మృతుడు శివ ట్రాక్టర్ పని నిమిత్తం స్వగ్రామం నుండి వీరఘట్టం వచ్చాడని, అయితే తన పని ముగించుకునిపార్వతీపురం వెళ్లేందుకు హై స్కూల్ వద్ద నడుకూరు గ్రామం నుండి వస్తున్న ట్రాక్టర్ ఎక్కాడు. అయితే ఆ ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ట్రాక్టర్ నుండి జారిపడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని తండ్రి రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.కళాధర్ తెలిపారు. మృతదేహాన్ని పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. మృతునికి తల్లి రాజమ్మ, భార్య రమ్యతోపాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు.

వేతన జీవులను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్

విశాలాంధ్ర - బెలగాం: సాధారణంగా బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారంటే వేతనాలు పెరుగుతాయని ఎదురుచూసే వేతన జీవుల ఆశలను రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అడియాసలు చేశారని ఏఐటీయూసీ పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వీస్ కుమార్ ఆరోపించారు. శనివారం స్థానిక ఏఐటయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ ప్రసంగంలో కొన్ని పథకాల అమలు కోసం కేటాయింపులు చేస్తామన్నారే తప్ప జీతాల కోసం పనిచేస్తున్న కార్మికులకు బడ్జెట్లో చోటు ఇవ్వలేదన్నారు. అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేసిన ఘనత తమదేనని చెప్పుకోవడం చూస్తే గడ్డి చూపించి గుర్రాన్ని పరిగెత్తించడం వంటిదేనని విమర్శించారు. ఇతర వాగ్దానాలైన ఆశా వర్కర్ల జీతాల పెంపునకు ఎటువంటి ప్రస్తావన చేయలేదని, ముఠా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు హామీ గురించి ప్రస్తావించలేదని, అలాగే భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరిస్తామన్న హామీకి అదే గతి పట్టించారన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ఈ బడ్జెట్లో జమ చేయలేదని, రాష్ట్రంలోని లక్షలాది మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు తమకు మినిమం టైం స్కేల్, ఉద్యోగాల పర్మినెంట్ అవుతాయని పెట్టుకున్న ఆశలపై కూటమి ప్రభుత్వం నీళ్లు జల్లిందన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సింహాద్రి దుర్గారావు, నాయకులు ఈవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టూరిజం అభివృద్ధికి చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర - సీతంపేట: గిరిజన మహిళలు ఆర్థికంగా ఎదగాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి సీతంపేట ఏజెన్సీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఐటీడీఏలోని ముక్కిడి పోలమ్మ జీడి ప్రాసెసింగ్ యూనిట్‌ని పరిశీలించారు. ఈ సందర్భంగా జీడి తయారు చేసే విధానాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కొండచీపుర్లు అగరుబత్తి, పసుపు ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించి, వీటి ఉత్పత్తిని మరింత పెంచాలని అన్నారు. వీడీవీకే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుటకు అన్ని చర్యలు తీసుకుంటా మన్నారు. వీడీవీకేలను అభివృద్ధి చేస్తామని అన్నారు. జీడి ప్రాసెసింగ్ యూనిట్‌కు అవసరమైన యంత్ర సామాగ్రిని సమకూరుస్తామని అన్నారు. అనంతరం గడిగుడ్డిలోని పట్టు పరిశ్రమ యూనిట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టు నుంచి దారం తీసే విధానాలను సెరికల్చర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జగతపల్లి వ్యూ పాయింట్‌ను పరిశీలించి టూరిజం అభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, ఈఈ రమాదేవి, డిఈ సింహాచలం, ఎంపీడీవో గీతాంజలి, ఏఈ నాగభూషన్, ఇతర మండల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గొలుసు దొంగతనాలపై డ్రోన్‌తో నిఘా

విశాలాంధ్ర - బలిజిపేట: గొలుసు దొంగతనాలు పేకాట, సారాయి తయారీ నివారణకు డ్రోన్‌తో నిఘా పెడుతున్నామని ఎస్ఐ సింహాచలం తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ సీతానగరం, గరుగుబిల్లి, బలిజిపేట మండల పరిధిలో గొలుసు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని పట్టుకోవడానికి ఎస్పీ ఆదేశాల మేరకు డ్రోన్ ద్వారా గాలిస్తున్నట్లు పేర్కొన్నారు. దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి నల్లని పల్సర్ బైక్‌తో ముఖానికి మాస్కు ధరించినట్లు, హెల్మెట్ పెట్టుకుని గ్రామీణ ప్రాంతంలో ఒంటరిగా తిరిగే మహిళలు మెడలోని బంగారం గొలుసు లాక్కుని పారిపోతున్నట్లు తెలిపారు. ఎవరైనా బండి లిఫ్ట్ అడిగితే ఎక్కొద్దని, ఇటువంటి సమాచారము 100, 112 నెంబర్లకు సమాచారం ఇస్తే తగిన పారితోషకం కూడా ఇస్తామన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీలు

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని పలు ఎరువుల దుకాణాలను సహాయ వ్యవసాయ సంచాలకులు, (సాలూరు) బి.మధు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఎరువుల దుకాణంలో రైతులకు కచ్చితంగా రసీదులు ఇవ్వాలని, రసీదు పుస్తకాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, అలాగే ఎరువుల ధరలు లభ్యత పట్టి ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.అవినాష్ మాట్లాడుతూ ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేశారు.

ఇంటర్ పరీక్షలలో 32 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - జియ్యమ్మవలస: మండలంలోని చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శనివారం ప్రారంభమైన తెలుగు 1 పేపర్‌కు 494 మంది హిందీ పరీక్షకి 20 మంది హాజరు కావలసి ఉండగా తెలుగు పరీక్షకు 31 మంది హిం దీ పరీక్షకు ఒకరు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ జి.శివప్రసాద్ అన్నారు. ఈ పరీక్షలకు డిపార్టెంటల్ అధికారిగా ఎం.సత్యనారాయణ ఉన్నారు

ఇంటర్మీడియట్ పరీక్షకు 93 శాతం హాజరు

సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: జిల్లాలో శనివారం ప్రారంభమైన ఇంటర్మీడియట్, ఒకేషనల్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని సంయుక్త కలెక్టర్ డా. ఎం.జే అభిషేక్ తెలిపారు. ఇంటర్మీ డియట్ పరీక్షలకు 26 కేంద్రాలు, ఒకేషనల్ పరీక్షలకు 08 కేంద్రాలు కేటాయించిన విషయం విదితమే. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు 6,350 మంది హాజరు కావలసి ఉండగా 5,892 మంది (92.79%) హాజరయ్యారు. మిగిలిన 458 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్ మొదటి సంవత్సరం పరీక్షకు 1,301 మంది అభ్యర్థులకు గాను 1,093 (84%) మంది హాజరు కాగా మిగిలిన 208 మంది గైరహాజరయ్యారు. మొదటి రోజు పరీక్ష నిర్వహణను సంయుక్త కలెక్టర్ డా. ఎం.జే అభిషేక్ గౌడ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, చూసి రాతలకు అవకాశం కల్పించవద్దని హెచ్చరించారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

విశాలాంధ్ర - జీకే వీధి: మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మహిళల ఆవశ్యకత తెలుపుతూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు ఒకటి నుండి 8వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. మహిళల హక్కులు సమానత్వం సాధికారితపై అవగాహన కల్పించామని తెలిపారు. జీకే వీధి మండలం పరిధిలో 2003 అంగన్వాడీ కేంద్రాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రామలక్ష్మి, వలసమ్మ, కృష్ణకుమారి, అంగన్వాడి సిబ్బంది, చిన్నారులు తల్లిదండ్రులు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 160 మంది విద్యార్థులు హాజరు

విశాలాంధ్ర - కొయ్యూరు: కొయ్యూరు మండలం కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలకు 179 మంది విద్యార్థులకు గాను 160 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్ ఎస్.జగన్నాథం తెలిపారు. ఈ పరీక్ష కేంద్రంలో రాజేంద్రపాలెంలో గల కస్తూర్బా పాఠశాల, గవర్నమెంట్ జూనియర్ కళాశాల గురుకుల కళాశాల నుండి ఇంటర్మీడియట్ పరీక్షల విద్యార్థులు రాస్తున్నారని తెలిపారు. మొదటిరోజు 19 మంది విద్యార్థులు గైహాజరయ్యారని ప్రిన్సిపల్ తెలిపారు. ఏటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్ అమలు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నుంచి ఇంటర్ మొదటి సంత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరం పరీక్షకు 5 మంది విద్యార్దులకు గాను పూర్తి స్థాయిలో విద్యార్థులు హాజరయ్యారని ఛీఫ్ సూపరిండెంటెంట్ వి.శంకర రావు, డిపార్టుమెంటల్ ఆఫీసర్ కెవి.రత్నం తెలిపారు.

వారం రోజులపాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కొయ్యూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వారం రోజులు పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించమని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కే.విజయ కుమారి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో ర్యాలీలు లబ్ధిదారులు, బాలికలతో కలసి మొక్కలు నాటడం పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం వంటివి చేయడం జరుగుతుందన్నారు. కంటారం సెక్టార్ పరిధిలో ఆదాకుల గ్రామంలో అంగన్వాడి కార్యకర్తకు శ్రీమంతం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సునీత, బాలమణి, మహాలక్ష్మి, బీసీ శేఖర్, డౌనురు వైద్యాధికారి లలిత అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి అన్నింటిపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల: విద్యార్థి దశ నుంచే అన్నింటిపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ షణ్ముఖరావు విద్యార్థులకు సూచించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురష్కరించుకుని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో కేజీబీవీ విద్యార్థినిలకు (వివిధ వెపన్స్) తుపాకులు, వాటి పేర్లపై అవగాహన కల్పించారు. నుర్మతి పోలీస్ అవుట్ పోస్ట్ సీఆర్ పీఎఫ్ ఓసి వినాయక్ ఆధ్వర్యంలో శనివారం నుర్మతి ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు రైటింగ్ సామగ్రి ఉచితంగా అందజేశారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహన నిబంధనలు పాటించండి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: మోటార్ వాహన సవరణ నిబంధనలను పక్కాగా పాటించాలని ఎస్సై పాపినాయుడ సూచించారు. మండలంలోని చాపరాయి జలవిహారి జాతీయ రహదారిలో వాహనదారులకు మోటార్ వాహన నిభందనలపై కరపత్రాలను పంచుతూ పోలీసులు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ తోపాటు మోటార్ "వాహన నిభందనలను అతిక్రమించకూడదని సూచించారు. హెల్మెంట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. వాహన రికార్డులు కలిగి ఉండాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

అమలులో కొత్త వాహన చట్టం

విశాలాంధ్ర - సీలేరు: రాష్ట్రంలో నేటి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త వాహన చట్టంను సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని సీలేరు ఎస్సై రవీంధ్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైకు నడిపే వారు హెల్మెట్ ధరించకుంటే రూ.1000, బైకు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించకపోతే రూ.1000, బైక్ నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే రూ.10వేలు, వాహనానికి భీమా లేకపోతే రూ.1000, పొల్యూషన్ సర్టిఫికేట్ లేకపోతే రూ.1500, వాహనాన్ని అతి వేగంగా నడిపితే రూ.1500లు జరిమానాలు ఉంటాయన్నారు.

కొత్త మోటారు వాహన చట్టంపై అవగాహన

విశాలాంధ్ర- అనంతగిరి: అనంతగిరి పోలీసు స్టేషన్ పరిధిలో కాశీపట్నం గ్రామంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి, ఎస్ఐ శ్రీనివాసరావులు రాష్ట్రంలో శనివారం నుంచి అమలైన కొత్త మోటారు వాహన చట్టంపై అవగాహన కల్పించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే భారీ జరిమానా లేదా జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా తప్పక హెల్మెట్ వాడాలని లేకపోతే ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమాన పడుతుందని హెచ్చరించారు.

చిరుధాన్యాల కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - చింతపల్లి: హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈనెల 3,4 తేదీల్లో నిర్వహించనున్న చిరుధాన్యాల (మిల్లెట్) కిసాన్ మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని లంబసింగి ట్రైబల్ ప్రోడక్ట్ ఎఫ్ బి ఓ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐ ఐ ఎం ఆర్) హైదరాబాద్ చిరుధాన్యాల రైతుల కొరకు నిర్వహిస్తున్న ఈ మిల్లెట్ కిసాన్ మేళా, ఇండస్ట్రీ మీట్‌కు ఆహ్వానం వచ్చినట్లు వారు తెలిపారు. ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్. సి తార సత్యవతి, డాక్టర్. సంగప్ప, డాక్టర్. శ్రీనివాస బాబు, ఇతర శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఈ మేళాను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

యదేచ్ఛగా కల్తీ ఆహారం విక్రయాలు

తూతూ మంత్రంగా ఆహార భద్రత అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర - పాడేరు: దేశంలో ఆహార కల్తీ కారణంగా పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. ఎంతోమంది రకరకాల వ్యాధుల బారిన పడి నరకయాతన అనుభవిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో స్వీట్ షాపుల నుండి హెూటల్స్, రెస్టారెంట్లు వరకు నాణ్యత లేని ఆహారాలు అమాయక గిరిజన ప్రజలకు విక్రయిస్తుండడంతో అనారోగ్యం బారిన పడి ఆస్పత్రి పాలవుతున్న పరిస్థితి నేడు నెలకొంది. శనివారం అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో ఉన్న శ్రీ న్యూ స్వీట్ షాపులో ఓ వ్యక్తి రసగుల్లా స్వీట్ తీసుకోగా అది దుర్వాసనతో వెదజల్లడంతో ఆ షాపు యజమానికి వెళ్లి అడగగా ఏదో పొరపాటు జరిగిందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటానని సమాధానం ఇచ్చాడు. అయితే పాడేరు పట్టణంలో ఉన్న హెూటల్, రెస్టారెంట్లలో నిలువ ఉంచిన మాంసాహారం వేడి చేసి వడ్డిస్తున్నారు. కలుషిత ఆహారం వల్ల రోజు ఎంతోమంది ఆసుపత్రుల పాలవుతున్నారు. కల్తికి అడ్డుకట్ట వేసేందుకు ఆహార భద్రత ప్రమాణాలు చట్టం 2006లో తీసుకువచ్చారు.

భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ ఈ చట్టం అమలను పర్యవేక్షిస్తుంది. అయితే అల్లూరి జిల్లా కేంద్రంలో ఉన్న ఆహార భద్రత అధికారులు మాత్రం తూతూ మంత్రంగా పర్యవేక్షిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పాడేరు పట్టణంలో అన్ని రకాల వస్తువులపై ఆహార భద్రత అధికారులు పర్యవేక్షణ చెయ్యకపోవడంతోనే ఇటువంటి కల్తీ తయారీ చేస్తున్నారని పలువురు గిరిజనులు ఆహార భద్రత అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా ఆహార భద్రత అధికారులు పాడేరు పట్టణంలో ఉన్న అన్ని రకాల వస్తువులపై మాస దుకాణాలపై హెూటల్స్ రెస్టారెంట్లపై తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలు ప్రజా సంఘాలు గిరిజన మేధావులు కోరుతున్నారు. అటుగా ఆహార భద్రత అధికారులు చర్యలు చేపడతారో లేదో వేచి చూద్దాం...? అల్లూరి జిల్లా ఆహార భద్రత అధికారికి వివరణ అడగగా అధికారులచే పర్యవేక్షించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వేణుగోపాల్ వివరణ ఇచ్చారు.

జెకె సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - చింతూరు: రంజాన్ పవిత్ర మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ముస్లిం పేదలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఒక్క కుటుంబానికి 10 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు కేజీ పంచదార, కేజీ సేమియా, కేజీ గోధుమరవ్వ, లీటర్ మంచి నూనె, కేజీ ఉప్పు, పసుపు కారంతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలవంక కనిపించిన రోజు నుండి ప్రత్యేక తరావీ నమాజ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు యాసీన్ మజీద్ ఇమామ్ ఇజాజ్ అహ్మద్, ఎస్ కే సుబహాని, ట్రస్ట్ సభ్యులు వహీదుల్లా ఖాన్, ఎస్ కే రియాజ్, షాజహాన్ గ్రామస్తులు పి సాల్మన్ రాజు, ముత్యాల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

8న ప్రగతిశీల మహిళా సంఘం విలీన సభ

విశాలాంధ్ర - బెలగాం: రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా విడిపోయి వేరువేరుగా పనిచేస్తున్న రెండు ప్రగతిశీల మహిళా సంఘాలు ఒక సంఘంగా ఏర్పడాలని భావించి విలీనం జరుతున్నట్లు పార్వతీపురం మన్యం జిల్లా ప్రగతిశీల మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి పి.రమణి తెలిపారు. ఈమేరకు శనివారం స్థానిక పార్వతీపురం వర్తక కళాసీ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా విడిపోయి వేరువేరుగా పనిచేస్తున్న రెండు ప్రగతిశీల మహిళా సంఘాలు ఒక సంఘంగా ఏర్పడాలని భావించి విలీనం సభను ఒంగోలులో ఈనెల 8వ తేదీన జరపాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ విలీన సభకు పార్వతీపురం మన్యం జిల్లా నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిస్తూ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చెంబుడు జయలక్ష్మి, జన్ని సబితా తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - బెలగాం: ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శివాని ఆధ్వర్యంలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ పట్నాన కామేశ్వరరావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు గొర్లి వెంకటరమణ, వాకాడ ఇందిర, శివాని మాట్లాడుతూ మార్చి 6వ తేదీన ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఛలో విజయవాడ కార్యక్రమంలో మన జిల్లాలో ఉన్న ఆశావర్కర్లందరూ పాల్గొంటున్నారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, శెలవులు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్ ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బంకురు సూరిబాబు, ఎం.గౌరి, టి.పద్మావతి, జి.భాగ్యలక్ష్మి, ఎం. పద్మావతి, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు పాల్గొన్నారు.

తొలి రోజు ఇంటర్మీడియట్ పరీక్షలలో 27 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - బలిజిపేట: ఇంటర్మీడియట్ పరీక్షలు తొలి రోజు శనివారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగముగా బలిజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల 246 మంది విద్యార్థులకు గాను 18 మంది గైర్ హాజరయ్యారు 228 మంది హాజరయ్యారు అదేవిధంగా పిఎస్ఎన్ జూనియర్ కళాశాలలో 48 మంది విద్యార్థులు హాజరవ్వగా 9 మంది గైర్హాజరయ్యారు. 39 మంది హాజర య్యారు అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.మాధవి, చీఫ్ సూప రింటెండెంట్ ఐ విజయలక్ష్మి తెలిపారు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు పోలీస్ బందోబస్తు మౌలిక సదుపాయములు ఏర్పాటు చేసినట్లు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గోపి మాస్టర్, కళాశాల సిబ్బంది పిఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ జగన్నాథం పాల్గొన్నారు.

సీలేరు నదిపై ఫ్లోటింగ్ జెట్ బ్రిడ్జి ఏర్పాటు

విశాలాంధ్ర - మోతుగూడెం: అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, మోతుగూడెం పరిధిలో గల పొల్లూరు జలపాతం వద్ద ఈ నెల 3వ తేదీన మన్యంకొండ జాతర సందర్భంగా ఒడిశా రాష్ట్ర ప్రభుత్వం సీలేరు నదిపై ఫ్లోటింగ్ బ్రిడ్జి ఏర్పాటు చేశారు. మన్యంకొండ జాతరను ప్రతి రెండేళ్లకు ఒకసారి ఒరిస్సా ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. ఈ జాతరకు వచ్చే వేలాది మంది భక్తులు సీలేరు నది మీదుగా పడవలపై రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు చోటు చేసుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. భక్తుల ఇబ్బంది దృష్టిలో పెట్టుకొని ఒరిస్సా ప్రభుత్వం సీలేరు నదిపై ఫ్లోటింగ్ బ్రిడ్జ్ ఏర్పాటు చేశారు.

కొబ్బరి చిప్పలతో గృహోపకరణాల తయారీ

విశాలాంధ్ర - రంపచోడవరం: ఏజెన్సీలోని యువతీ యువకులకు కొబ్బరి చిప్పల ద్వారా వివిధ రకాలైన వస్తువులు తయారీపై మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికా కట్టా సింహాచలం పేర్కొన్నారు. శనివారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టాసి సింహాచలం పందిరి మామిడి హార్టికల్చర్ పరిశోధన కేంద్రంలో మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీలోని ఏడు మండలాలలోని యువతి యువకులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా పందిరి మామిడి ఉద్యానవన పరిశోధన కేంద్రంలో రీజనల్ కార్యాలయం విజయవాడ వారి ఆధ్వర్యంలో కొబ్బరి చిప్పల వస్తువులపై ఆసక్తిగల యువతీ యువకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గృహాలలో అలంకరణ కొరకు వివిధ రకాలైన వస్తువులు ఈ పరిశోధన కేంద్రం ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ శిక్షణలో 13 రకాలైన వస్తువులు తయారీ ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒక్కొక్క గిరిజన రైతుకి 10 నుండి 20 కొబ్బరి మొక్కలు రెండు సంవత్సరాలలో 20 వేల కొబ్బరి మొక్కలు సరఫరా చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు.

ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చింతపల్లి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఆ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం.విజయభారతి ఆధ్వర్యంలో విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్ సహకారంతో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కంటి వైద్యులు సమృద్ధి దేశముఖ్, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న సుమారు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రధానాచార్యురాలు విజయభారతి సహా కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అనంతరం వచ్చిన గ్రామంలోని ప్రజలకు, పాత్రికేయులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆప్తాలమిస్టు జానిజాక్సన్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం వాహనదారులు నూతన వాహన చట్టంలో నిబంధనలు, నియమాలు పాటించవలసిందిగా విఆర్ పురం ఎస్సై సంతోష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

హెల్మెంట్ లేకుండా వాహనం నడిపితే 1000 రూపాయలు. బీమా సర్టిఫికెట్ లేకుండా వాహనం నడిపితే 2000 నుండి 4000 వరకు జరిమానా, లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5000 జరిమానా విధిస్తామన్నారు.

అక్కరకు రాని అంగన్వాడీ సెంటర్..

శిధిలమైన పెంకుటిల్లులో చిన్నారుల విద్యాభ్యాసం
భయం గుప్పెట్లో తల్లిదండ్రులు

విశాలాంధ్ర - రంపచోడవరం: ఏళ్లు గడుస్తున్న గిరిజనాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే చందంగా మారిందనటానికి నేటికీ అనేక అంశాలు తార్కాణంగా మారుతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం మర్రివాడ పంచాయతీ భీమవరం గిరిజన గ్రామంలో మినీ అంగన్వాడి కేంద్రం ఒక ఉదాహరణగా చెప్పొచ్చు. సుమారుగా గత పది సంవత్సరాలుగా ఆ గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లేక పాడుబడిన పెంకుటిల్లు కిందే భయం భయంగా ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక భయం గుప్పెట్లో దిన దిన గండం నూరేళ్లు ఆయుష్షు అన్న చందంగా రోజు వారీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులు అనేక మార్లు మొర పెట్టగా మంజూరు అయిన మినీ అంగన్వాడీ భవనం నిర్మాణం ప్రారంభించి సుమారు పదేళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తి కాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతుండగా పిల్లలు, సిబ్బంది తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పది సంవత్సరాలలో మినీ అంగన్వాడి కేంద్రం కొంతవరకు భవనం కట్టినా అది అసంపూర్తిగా మిగిలి ఉంది. ఈ అంగన్వాడీలో 16 మంది పిల్లలు ఉండడగా వర్షాకాలం వస్తే పెంకుటిల్లు కారిపో వడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభు త్వంలో ఈ మినీ అంగన్వాడి కేంద్రం పూర్తి చేస్తామని గ్రామస్తులకు అధికారులు చెప్పినా ఇప్పటివరకు ఈ మినీ అంగన్ వాడి కేంద్రం పూర్తికాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మధ్యలో ఆగిన మినీ అంగన్వాడి కేంద్రాన్ని పూర్తి చేయాలని కోరుతున్నారు.

మా బడిని మోడల్ స్కూల్ పేరుతో తొలగించొద్దు

విశాలాంధ్ర - బలిజిపేట: మండలం పలగర గ్రామం గుడివాడ కాలనీలో ఉన్న ఎలిమెంటరీ స్కూలుని మోడల్ స్కూల్ పేరుతో తొలగించవద్దని పిల్లల తల్లిదండ్రులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ వెలుగు శ్యాంబాబు, దేవి మాట్లాడుతూ మేము మడ్డువలస రిజర్వాయర్ ముంపు గ్రామాల నుండి వచ్చిన నిర్వాసితులు గత 20 సంవత్సరాలుగా గుడివాడ కాలనీ కొత్తిష కాలనీగా ఏర్పడి సుమారు 500 కుటుంబాలు నివసిస్తున్నామని, అప్పటి ప్రభుత్వం నిర్వాసితుల పిల్లల చదువుకి స్కూలు కట్టించారని, అప్పట్నుండి మా పిల్లలు ఇక్కడే చదువుతున్నారని, మేమందరం వ్యవసాయ పనుల కోసం వలసలు పోతూ వస్తూ ఉంటామని, మా ఇంటి దగ్గర ఉన్నటువంటి ముసలి వాళ్ళ దగ్గర మా బంధువుల దగ్గర పిల్లలను ఉంచి వలసలు పోతున్నా మా నిర్వాసితులకు అందుబాటులో స్కూల్ ఉండడం వల్ల ఎంతో ఉపయోగం ఉందని, పైగా మోడల్ స్కూల్ పేరుతో వలగర ఎలిమెంటరీ స్కూల్‌కి మార్చడం వల్ల. త్రోవలో స్మశానం రెండు చెరువులు పెద్ద అంకలం కాలువ ఉండడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం కూడా ఉందన్నారు. అధికారులు స్పందించి తమ పాఠశాలను తరలించొద్దని కోరారు. ఈ నిరసనకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శియమ్మల మన్మధరావు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు కమిటీ తల్లిదండ్రులు నారాయణరావు, బుడ్డి, జయ్యమ్మా, నూకమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ దుడ్డు సత్యనారాయణ సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర చింతపల్లి: మన్యం ప్రజా గాయకుడు డాక్టర్ దుడ్డు సత్యనారాయణ ను సత్కరించు కోవడం ఆదివాసీ బిడ్డలుగా తమకతో గర్వకారణమని స్థానిక ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కే బాలం పడాల్ అన్నారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన శుభ సందర్భంగా మన్యం ప్రజా గాయకుడు డాక్టర్ దుడ్డు సత్యనారాయణను ఆదివాసి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్ల గ్రామంలో శనివారం దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాలంపడాల్ మాట్లాడుతూ మన్యప్రజల కష్టాలు ఎరిగిన మనిషి దుడ్డు సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా బాలం పడాల్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ట్రస్ట్ సభ్యులు, అంతర్ల గ్రామస్తులు, గిరిజనులు పాల్గొన్నారు.

వేసవి ఎద్దడి నివారణకు క్రాస్ ప్రోగ్రాం

విశాలాంధ్ర,సీతానగరం: వేసవి కాలంలో మంచినీటి సమస్యలు పరిష్కారానికి క్రాస్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ పాండ్రాంకి త్రివిక్రమరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈఈ పవన్ కుమార్లు తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో క్రాస్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని జెండాఊపి ప్రారంభించారు. వేసవిలో గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు లేకుండా బోర్లను, రక్షిత మంచినీటి పథకాలను శుభ్రంచేసి వాటిని మరమ్మత్తులు చేయడంతో ప్రజలకు త్రాగునీరు అందజేస్తామని చెప్పారు. అన్ని గ్రామాల్లో మెకానిక్ సిబ్బంది పర్యటించి త్రాగునీరు సమస్యలు పరిష్కారం చేయటం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో పంప్ మెకానిక్ చందనపల్లి సత్యనారాయణ, బోర్ మెకానిక్కులు సత్యనారాయణ, కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

పోరాట యోధులకు ఎమ్మార్పీఎస్ నివాళులు

విశాలాంధ్ర - గంగవరం: ఏబీసీడీ వర్గీకరణ పోరాటంలో పశువులు బాసిన సోదర సోదరీమణులకు రాజవరం గ్రామంలో నివాళులర్పించినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నిర్మర్తి చిన్నబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంస్మరణ సభ నిర్వహించడం జరిగిందన్నారు. ఆయన ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ మార్చి ఒకటవ తేదీన సంస్మరణ సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఏబిసిడి వర్గీకరణ కోసం సుమారు 30 సంవత్సరాల సుదీర్ఘమైన పోరాటంలో మాదిగ ముద్దుబిడ్డలు హైదరాబాద్ నగరంలో గాంధీభవన్ ముట్టడి సమయంలో పోలీసు వారు కాల్పుల్లో మరణించినటువంటి మాదిగ బిడ్డలను మాదిగ జాతి యావత్తు మార్చి ఒకటో తారీఖున స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండలం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఈదుల సత్తి కొండ, నిడమర్తి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో మహిళా దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: మండల కేంద్రం డుంబ్రిగుడలో ఐసీడీఎస్ సీడీపీవో నీలిమ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను నిర్వహించారు. బేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సైకిల్ ర్యాలీని చేపట్టగా, అంగన్వాడీ కార్యకర్తలు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా థింసా నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసీల్దార్ ముజీబ్, ఎంఈవో సుందర్రావు, మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు క్రిష్ణకుమారి, సూపర్వైజరు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించండి

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల గిరిజన సంక్షేమశాఖ సహాయ అధికారి మల్లికార్జునరావు సూచించారు. మండలంలోని అడపవలస గిరిజన ప్రాథమిక పాఠశాలలో శనివారం ఆయన సందర్శించారు.

మధ్యాహ్న భోజన మెనూతోపాటు చిన్నారుల అభ్యసన ప్రగతి, రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే చిన్నారులకు చదువులపై ఉపాధ్యాయులు మక్కువ చూపించాలన్నారు. ఆటలు, పాటలతోపాటు శారీరకంగా, విద్య ప్రగతిని చిన్నారులకు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఓపెన్ హౌస్ నిర్వహించిన చింతూరు ఏఎస్పీ

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా చింతూరు ఏఎస్పీ కార్యాలయంలో శనివారం డిగ్రీ విద్యార్థినిలకు ఎఎస్పీ ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్పి పంకజ్ కుమార్ మీనా, సిఐ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మార్చ్ 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు మహిళా వారోత్సవాల నిర్వహణ, 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా తమ పోలీస్ స్టేషన్‌లో మహిళల హక్కులు, మహిళా సాధికారిత, మహిళా చట్టాలు, విద్యార్థినుల ర్యాగింగ్, తదితర అంశాలపై ఎఎస్పి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ తెల్లం దుర్గాప్రసాద్, యస్ఐ రమేష్, ఏఎస్ఐలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, శావిడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ అహమద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర - కొయ్యూరు: కొత్త వాహన చట్టాన్ని అమల్లోకి తెచ్చేందుకు జిల్లా ఉన్నతాధికారులు అన్ని చర్యలు చేపట్టారని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వాహనదారులు ఇకపై హెల్మెట్ లేకుండా ప్రయాణం కొనసాగిస్తే 1000రూపాయలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ప్రయాణిస్తే 5000, మద్యం తాగి సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడిపినట్లయితే 10,000 రూపాయలు విధిస్తామన్నారు.

ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - పాడేరు: ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు మహేష్ 38వ జన్మదిన వేడుకలు ఆ కార్యాలయంలో ఘనంగా సంఘ సభ్యులు నిర్వహించారు. ముందుగా సభ్యులందరూ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కుటుంబ సభ్యులతో పిల్లాపాపలతో ఆనందంగా గడపాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కె కృష్ణారావు, రాజారావు శంకర్రావు, శ్రీ హర్ష, లక్ష్మేశ్వరరావు, శ్రీరామ్, రామ్, కోటి బాబు, సంఘ సభ్యులు జిమాడుగుల కాంగ్రెస్ యూత్ లీడర్ వంతల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పశువుల వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పరిశీలన

విశాలాంధ్ర - గంగవరం: మండలంలో నిర్వహిస్తున్న పశువుల గాలికుంటు వ్యాధి, బ్రుసెల్లాసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని రంపచోడవరం డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు అహ్మద్ షరీఫ్ తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్చి 1 నుండి 31 వరకూ జరిగే ఈ రెండు వ్యాధుల నిరోధక టీకాల కార్యక్రమం ను రైతులు సద్వి ని యోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయన కుసుమరాయిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు నిర్మిస్తున్న గోసాలను పరిశీలించారు. ఆయన వెంట నెల్లిపూడి గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పరిశిక అప్పన్న బాబు, లైవ్ స్టాక్ అసిస్టెంట్లు అనంతలక్ష్మి, రాజు, సాంబమూర్తి పాల్గొన్నారు.

తొలిరోజు 586 మంది ఇంటర్ విద్యార్థులు గైర్హాజరు

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో 34 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం ప్రారంభం కాగా జనరల్, ఒకేషనల్ విద్యార్థులు కలిపి 9,335 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 8,749 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి డి. మంజులవీణ చెప్పారు. శనివారం నాడు మొదటిరోజున పార్వతీపురం సీతానగరంలలో పలు పరీక్షా కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు.తొలిరోజు సాధారణ కోర్సు విద్యార్థులు 245మంది, వొకేషనల్ విద్యార్థులు 341మంది కలిపి 586 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయినట్లు చెప్పారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సందర్శించారని తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా జరిగేల తగు చర్యలు తీసుకోవాలని కోరారు. భామిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు అయినట్లు డివిఈఓ తెలిపారు. జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, సిట్టింగ్ స్క్వాడ్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణ చేశాయన్నారు.

94 శాతం పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో 94శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశామని ఎంపీడీఓ త్రివిక్రమరావు తెలిపారు. 11వేల 120మంది పెన్షన్ దారులకు 4కోట్ల 67లక్షల 75వేల 5వందలరూపాయలు మంజూరుకాగా 21సచివాలయంల సిబ్బంది మొదటిరోజున 94శాతం పంపిణీ చేశామని చెప్పారు. పలు గ్రామాల్లో తాను పర్యటించి పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు.

పింఛన్లు సద్వినియోగం చేసుకోండి: జేసీ డా. అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పింఛను పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డా. ఎంజె అభిషేక్ గౌడ సూచించారు. శనివారం పాడేరు మండలం గుట్టులపుట్టులో ఫించన్ల పంపిణీని ప్రారంభించిన జేసి మాట్లాడుతూ వివిధ కేటగిరీల కింద లబ్ధిదారులకు పింఛన్లు ప్రతి నేలా ఒకటవ తేదీన అందజేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని దానిని అమలు చేయదానికి ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని జేసి తెలిపారు. మొదటి రోజైన శనివారం సాయంత్రం 05.00 గంటల సమయానికి సుమారు 93 శాతం మందికి ఫించన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 1,22,907 మందికి రూ. 51,65,57,500లు పింఛన్లు మంజూరు కాగా సాయంత్రం 05.00 గంటల సమయానికి 1,14,219 మందికి రూ. 47,79,26,000లు పంపిణీ జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి వి.మురళి, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎల్.రజని, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా పోలీస్

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ సన్యాసినాయుడు, ఎస్సై నరసింహమూర్తి ఉన్నత పాఠశాల విద్యార్థినులను సమావేశ పరిచారు. ఈ సందర్భంగా సీఐ విద్యార్థినులతో మాట్లాడుతూ ప్రభుత్వం మహిళ రక్షణ కోసం అనేక చట్టాలు రూపొందించందని, ఎవరైనా ఏడిపించిన, చులకనగా మాట్లాడిన, చిన్నవయస్సులో వివాహాలు చేసిన నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కి వచ్చి తెలపాలని, ఫోక్సో చట్టం, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు, సైబర్ క్రైమ్స్‌పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు శివ, వెంకటరమణ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

కష్టపడి.. ఇష్టపడి చదివారు....

చదువుల తల్లి ఒడిలోకి చేరారు..

పాలకొండ ప్రాంత విద్యార్థులకు వైద్య వృత్తిలో పట్టాల మంజూరు

విశాలాంధ్ర - పాలకొండ/వీరఘట్టం: కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు ఇది నాడు చెప్పిన పెద్దల మాట నేటికీ ఇదిఅక్షర సత్యం,పాలకొండ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదివారు చదువుల తల్లి ఒడిలోకి చేరారు పాలకొండ పట్టణానికి చెందిన కొట్టిశవరుణ్ సాయి ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు స్థానిక వివేకానంద స్కూల్లో చదివెడు ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ శ్రీ చైతన్య లో చదివి శ్రీకాకుళం రిమ్స్ వైద్య కళాశాలలో 2019వ సంవత్సరంలో చేరారు,పాలకొండ పట్టణానికి చెందిన మరో విద్యార్థి సుబ్రహ్మణ్యంసాయిరితిష్ పాలకొండలోనే ప్రాథమిక విద్య అభ్యసించి ఇంటర్ విశాఖపట్నం శ్రీ చైతన్య లో చదివి ఆంధ్ర యూనివర్సిటీలో మెడికల్ కళాశాల లో2019లో చేరారు అలాగే వీరఘట్టం మండలం విక్రముపురముగ్రామానికి చెందిన మాచెర్ల దేవిశ్రీ వెన్నెల వలస నవోదయ స్కూల్లో ప్రాథమిక విద్యను అభ్యసించి శ్రీ చైతన్యాలో ఇంటర్మీడియట్ చదివి శ్రీకాకుళం రిమ్స్ లో 2019లో వైద్య కళాశాలలో చేరారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు కష్టపడివైద్య కళాశాలలో చదివి ఎంబీబీఎస్ వైద్య శాస్త్ర పట్టాలు పుచ్చుకోవడం ఆనందదాయకంగా ఉందని ఇంకా వైద్య వృత్తిలో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు మాకు తల్లిదండ్రులు గురువుల ప్రోత్సాహం వలన ఈ స్థాయికి చేరుకోగలిగామని ఆనందం వ్యక్తం చేశారు వరుణ్ సాయి తల్లిదండ్రులు పాలకొండ పట్టణంలో తండ్రి కొట్టిశ రాజశేఖర్ మెడికల్ షాప్ నిర్వహిస్తున్నారు తల్లి సత్యవతి పాలకొండ నగర పంచాయతీ మెప్మాలో విధులు నిర్వహిస్తుండగా, సుబ్రహ్మణ్యం సాయిరితీష్, తల్లితండ్రులు దేవివిలాస్ సురేష్ రాధిక ప్రస్తుతం విశాఖపట్నంలో ఉంటున్నారు, అలాగే మాచెర్ల దేవిశ్రీ తల్లిదండ్రులు శ్రీనివాసరావు ఉషారాణి విక్రముపురం గ్రామంలో ఉంటున్నారు.ఈ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువుల పట్ల శ్రద్ధ పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

నేటి నుండి నూతన చలానా విధానం

విశాలాంధ్ర - మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలంలో కార్యాలయం నుంచి నేటి నుంచి, కొత్త జీవో ప్రకారం ఆదివారం నుండి నూతన చలానా విధానం అమలు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం. వెంకటరమణ శనివారం తెలిపారు. లైసెన్స్ లేని వ్యక్తికి వాహనం నడిపితే గతంలో జరిమాన వెయ్యి రూపాయలు ఉండేదని ప్రస్తుతం ,5000 రూపాయలు పెరిగిందన్నారు. సీట్ బెల్ట్ హెల్మెట్ ధరించకపోతే వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తామ న్నారు. మైనర్లు వాహనం నడిపితే పదివేల రూపాయల జరిమాన విధిస్తామన్నారు. మండల ప్రజలు కొత్త జీవో ని తప్పకుండా ప్రతి ఒక్కరు పరిశీలించాలని మొత్తం 11 రకాల నిబంధనలు సంబంధించి, నిబంధనలు, ఉల్లంఘించిన ఎడల, కేసులు తప్పవని సూచించారు, విధిగా వాహన పత్రాలు, హెల్మెట్, కలిగి ఉండాలన్నారు. వాహనాల తనిఖీలు నిరంతరం జరుగుతాయని ఎస్ఐ ఎం వెంకటరమణ తెలిపారు.

నూతన ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - గంగవరం: మార్చి ఒకటో తేదీ నుండి అమల్లోకి వచ్చిన నూతన ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిందేనని గంగవరం ఎస్సై బి వెంకటేష్ సూచించారు. శనివారం స్థానిక వై జంక్షన్ లో నూతన ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని హెల్మెట్ లేని వాహనదారులకు వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలాగే వెనుక కూర్చున్న వ్యక్తి కూడా ఇదే నిబంధన వర్తిస్తుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి 5000 రూపాయలు ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వారికి జరిమానాలను విధించడం జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఆశ్రమ బాలికున్నత పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా పోలీసు వ్యవస్థ పనితీరును విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన మోటార్ వాహన చట్టంతో "తస్మాత్ జాగ్రత్త"

విశాలాంధ్ర - చింతపల్లి: వాహనదారులు నూతన వాహన చట్టం పట్ల అవగాహన పెంచుకొని ముందడుగు వేయాలని లేనిపక్షంలో అధిక మొత్తంలో పెనాల్టీలు చెల్లించవలసిన పరిస్థితి ఉంటుందని గుర్తించాలని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వి వెంకటేశ్వరరావు తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం మార్చి ఒకటి నుంచి ప్రతిష్టాత్మకంగా అమలువరుస్తున్న నూతన వాహన చట్టంలోని నియమ నిబంధనలను విధిగా పాటించాలన్నారు. లేనిపక్షంలో తీసుకునే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులందరూ నూతన చట్టం నియమ నిబంధనలను అనుచరించవలసిందిగా ఆయన సూచించారు. అదే క్రమంలో సాయంత్రం గ్రామంలో వాహనదారులతో సమావేశమైన ఆయన నూతన వాహన చట్టం నియమ నిబంధనలను వారికి తెలియజేసి తదనుగుణంగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు వాహనదారులకు నూతన మోటారు చట్టం ప్రతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ఐ వెంకటరమణ, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - ఎటపాక: ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సీఐ కన్నప్ప రాజు పేర్కొన్నారు. ఎటపాక మండలం లోనీ శ్రీరామ్ నగర్ కాలనీ ప్రజలతో కలిసి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స లేకుం డా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతోపాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని సీఐ సూచించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - పాచిపెంట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బొత్స అనంతలక్ష్మి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్లు మండల కేంద్రమైన పాచిపెంట కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిఓ మాట్లాడుతూ ఈ దినోత్సవ మార్చి ఒకటి నుండి 8వ తేదీ వరకు నిర్వహించడం ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మహిళలు పై జరుగుతున్న దాడులు గురించి వివరిస్తూ అదేవిధంగా మహిళల యొక్క హక్కులను వారి ఎదుర్కొంటున్న సమస్యలను పిఓ వివరించారు. అదేవిధంగా మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజీ ఇందిరా పలువురుఅంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు

విశాలాంధ్ర - జీకే వీధి: నిబంధనలకు విరుద్ధంగా వాహనాల నడిపితే చర్యలు తప్పవని జీకే విది సీఐ వరప్రసాద్ హెచ్చరించారు. జీకే వీధిలో శనివారం నూతన మోటార్ వెహికల్ చట్టంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మోటార్ వెహికల్ చట్టం ప్రకారము వాహనదారులు పాటించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు నిబంధన అనుసరిస్తూ వాహనాలు నడపాలని సిఐ పేర్కొన్నారు.

అజోలా యూనిట్లను పెంచాలి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర, పార్వతీపురం:పార్వతీపురం మన్యం జిల్లాను మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అజోల యూనిట్లను పెంచుతున్నామని, దీనిలో భాగంగా పత్తి పంటను తగ్గించి మొక్కజొన్న, వరిని పండించాలని గిరిజన ప్రాంతాల్లోని రైతులకు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు.

స్వర్ణాంధ్ర వాలంటీర్లకు శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర,పార్వతీపురం/ పార్వతీపురంటౌన్ : స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో స్వచ్ఛ సుందర పార్వతీపురం ఆవిష్కరణకు అడుగులు పడుతున్నాయని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు తెలిపారు. స్వచ్ఛ సుందర పార్వతీపురం కార్యక్రమం వాలంటీర్ లకు టి టి డి కళ్యాణ మండపం లో శనివారం శిక్షణా కార్యక్రమం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ కన్సల్టెంట్ శ్రీనివాసన్, జట్టు ఆశ్రమ నిర్వాహకులు పద్మజ లతో కలిసి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాను సుందరంగా తీర్చిదిద్దడమే స్వచ్ఛ సుందర పార్వతీపురం లక్ష్యం అన్నారు. అన్ని పంచాయతీలలో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఉద్యమ రూపంలో చేపట్టడం జరుగుతుందని ఆయన చెప్పారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్ లకు ఆయన అభినందించారు. ఈనెల 12వరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి తీసుకోవాలని ఆయన అన్నారు. వీటిలో గాజు, ప్లాస్టిక్ సామగ్రి వేరు చేసి చెత్త నుండి సంపద తయారు చేయాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామం ఆదర్శంగా నిలవడానికి వాలంటీర్ లు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ కన్సల్టెంట్ శ్రీనివాసన్ మాట్లాడుతూ చెత్త నుండి సంపద తయారు చేయవచ్చన్నారు. ఇంటి నుండి చెత్తను ప్రతి 12 గంటలకు ఒకసారి సేకరించాలని ఆయన చెప్పారు. చెత్త నుండి సంపద తయారు చేసే ప్రక్రియ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన చెప్పారు.

కేరంగి గ్రామాన్ని ప్రకృతి సేద్య గ్రామంగా తీర్చాలి

విశాలాంధ్ర - పాచిపెంట: కేరంగి గ్రామాన్ని ప్రకృతి సేద్య గ్రామంగా తీర్చిదిద్దాలంటే రైతుల తోడ్పాటు ఎంతో అవసరమని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు. గ్రామ రైతులు మరియు గ్రామ పెద్దల ఆకాంక్ష మేరకు ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ గత నెలరోజులుగా గ్రామ పెద్దలు ప్రకృతి వ్యవసాయ సన్నద్ధత సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరడం ఆనందదాయకమని గిరిజన రైతులందరూ ప్రకృతి సేద్యం దిశగా నడవాలని కోరారు .అనంతరం గ్రామం నుండి పదిమంది రైతులు ప్రకృతి సేద్యం చేయటానికి ముందుకు వచ్చారు .పర్యావరణాన్ని కాపాడుకోవాలన్న నేలల ఆరోగ్యం పోషకాలభ్యత పెంపొందించాలన్న ఆరోగ్యవంతమైన పంటలు పండించి ప్రజల ఆరోగ్యం కాపాడాలన్న భూతాపాన్ని తగ్గించి జీవ వైవిధ్యాన్ని పెంచుకోవాలన్నా ప్రకృతి సేద్యమే ప్రధాన ఆయుధం అని తెలిపారు. రైతులు చిరుధాన్యాల సాగును పెంచాలని ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి చిరుధాన్యాలను కొనుగోలు చేస్తుందని ఘన ద్రవ జీవామృతాలను వినియోగిస్తే పోడు భూములలో కూడా అధిక దిగుబడి పొందవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములకు కూడా నీటి పంపులు అవసరమని పై అధికారులకు విషయాన్ని తెలియజేయమని కోరారు. అనంతరం గ్రామంలో చెక్ డాం అవసరమైన ప్రాంతాన్ని అలాగే శిథిలమైన చెక్ డాం ను పరిశీలించి రైతుల అవసరాలను జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా జిల్లా కలెక్టర్ వారికి తెలియజేయబడుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య 2 సురేష్ గ్రామ వ్యవసాయ సహాయకులు అనిల్ కుమార్ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

అమల్లోకి నూతన మోటారు వాహన చట్టం

విశాలాంధ్ర - కొయ్యూరు: కూటమి ప్రభుత్వం కొత్తగా అమలు పరచనున్న మోటారు వాహన చట్టం ప్రకారం ఎటువంటి వారైనా విధిగా నిబంధనలు పాటించి తీరాలని లేనిపక్షంలో చట్ట పరమైన చర్యలు, జరిమానా తప్పదని సర్కిల్ ఇనస్పెక్టర్ వెంకటరమణ, ఎస్ ఐ కిషోర్ వర్మ లు అన్నారు. జిల్లా ఎస్పీ తక్షణ ఆదేశాల అమలు చేసే దానిలో భాగంగా స్థానిక సర్కిల్ కార్యాలయంలో సి ఐ, ఎస్ ఐ లు విలేకర్ల తో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రభుత్వం విడుదల చేసిన నూతన వాహన చట్టం పై వివరించారు. రోడ్లపై ద్విచక్ర వాహనం నడిపేందుకు రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. వాహనధారునికి భీమా, కాలుష్య రహిత ధ్రువపత్రాలతో పాటు హెల్మెట్ విధిగా ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనంపై వెళ్తూ హెల్మెట్ లేకపోతే రూ. వెయ్యి, బైక్ వెనుక కూర్చున్న వ్యక్తికి హెల్మెట్ లేకపోయినా వెయ్యి కట్టాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే 10 వేలు, వాహనానికి భీమాకు వెయ్యి, రెండవసారి దొరికితే 2 వేలు, శబ్ద, పొగ తోపాటు, నిషేధిత పార్కింగ్ కు 15 వేలు, అతివేగంగా వాహనం నడిపితే వెయ్యి, మైనర్లు డ్రైవింగ్ చేస్తే వెయ్యి, ప్రయాణికులను రవాణా చేస్తే మనిషికి 2వందలు రుసుం ఖచ్చితంగా చెల్లించి తీరాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎస్ ఐ కిషోర్ వర్మ లు స్పష్టమైన ప్రభుత్వ నిబంధనల్ని తెలియజేసారు. శనివారం నుంచే ఈ నిభందనలు అమలులోకి వచ్చినట్టు వారు తెలిపారు.

కర్బూజ పంట ధ్వంసం చేసిన ఏనుగులు

విశాలాంధ్ర - కురుపాం: అడవి ఏనుగులు గుంపు కురుపాం పంచాయతీ పూతిక వలస లో మర్రాపు శేషాచలం అనే రైతులకు సంబంధించిన రెండు ఎకరాల కర్బూజ పంటను ధ్వంసం శనివారం ఉదయం ధ్వంసం చేసాయి. అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయి సందర్శన చేపట్టి నష్టం అంచనా వేశారు. రైతు శేషాచలం మాట్లాడుతూ సుమారు ఐదు లక్షల రూపాయల పంట ధ్వంసం చేసాయని ఆవేదన వ్యక్తంచేశారు.

అగ్నికి ఆహుతైన పెంకుటిల్లు

విశాలాంధ్ర - మక్కువ: మండలంలో శనివారం మధ్యాహ్నం, నగిరి కటకం గౌరీ తాలూకా పెంకుటిల్లు అగ్నికి ఆహుతి అయినది ఇంట్లో దీపం వెలిగించి గా ఎలుకలు దీపాన్ని లాక్కుపోవడంతో ఇంట్లో ఉన్న బట్టలకు అగ్ని అంటుకోవడంతో మంటలు వ్యాపించాయి. వెంటనే చుట్టుపక్కల వారు స్పందించి మంటలను అదుపు చేశారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు ఒరిజినల్ పత్రాలు కాలిపోయాయి. ఇంట్లో సామాగ్రి కాలిపోయిందని కుటుంబ సభ్యులు వాపోయారు.

జిల్లా స్థాయి సైన్స్ పోటీలకు ములక్కాయ వలస విద్యార్థులు

విశాలాంధ్ర - మక్కువ : మక్కువ మండలంలో ములక్కాయ వలస ఆదర్శ పాఠశాల విద్యార్థులు మండల స్థాయి సైన్స్ పోటీలలో వక్తృత్వ పోటీలలో జూనియర్ నుంచి కీర్తన , సీనియర్ నుంచి సిహెచ్ హేమ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. వీరిని సైన్స్ ఉపాధ్యాయులు రత్న కుమారి, నాగమణి ,అనిల్ కుమార్, కృష్ణవేణీ, మురళి దిశా నిర్దేశాలు ఇచ్చారు. దీనికి సహకరించిన ఉపాధ్యాయులను, ప్రథమస్థానంలో నిలిచిన విద్యారులను ప్రిన్సిపాల్ డా. ఎన్. స్వర్ణలత, ఉపాధ్యాయులు అభినందించారు.

తురకనాయుడు వలస సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని తురకనాయుడువలస గ్రామ సచివాలయంలో ఎంపిడిఓ శంబంగి రమేష్ ఆకస్మిక సందర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అయన ఉదయం 10.30 గంటలకు 82 శాతం పంపిణీ చేయడంతో సంతృప్తి వ్యక్త పరిచిన ఆయన పింఛన్ల పంపిణి పారదర్శకంగా జరగాలని అన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం -3 ను సందర్శించి హాజరు తక్కువగా ఉండడంతో హాజరు శాతం మెరుగుపరుచుకోవాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం సచివాలయంలో పలు రికార్డులను పరిశీలించి ప్రధాన మంత్రి సూర్యఘర్, ఎస్ఎంఎస్ఈ తదితర సర్వేల యొక్క స్థితిని అడిగి తెలుసుకొని త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ముస్లింల పవిత్ర మాసం రంజాన్

నెలవంక రాకతో నేటి నుంచి రంజాన్ నెల ప్రారంభం

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు అతి పవిత్రంగా భావించే మాసం " రంజాన్ "ఇస్లామియా క్యాలెండర్ లోని 9వ నెల ఈ పర్వదినం. నెలవంక రాకతో ముస్లింలు నెలరోజులపాటు ఉపవాస దీక్షతో మరలా నెలవంక చూసి జరుపుకునే అతి పవిత్రమైన పర్వదినం "రంజాన్" ముస్లింలు అత్యంత పవిత్రంగా ప్రతి ఏటా ఈ రంజాన్ పండుగ ను పవిత్రం గా జరుపుకుంటారు. ముస్లింలు చాంద్రమాన క్యాలెండర్ ను అనుసరిస్తారు. ఆ చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ క్యాలెండర్ తొమ్మిదవ నెల రంజాన్. దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల యొక్క కలయికే ఈ రంజాన్ మాసపు సారాంశం. ఖురాన్ ప్రకారం రంజాన్ నెలలో విధిగా ఆచరించవలసిన నియమం ఉపవాస వ్రతం. ఈ ఉపవాస వ్రతం ను పార్సీ భాషలో "రోజా" అంటారు . ఈ ఉపవాస దీక్షలకు సంబంధించి, ఖురాన్ గ్రంథం ప్రకారం విశ్వాసులారా,గత దైవ ప్రవక్త ల అనుసరించే వారికి, ఎలా ఉపవాసాలు విధిగా నిర్ణయించబడ్డాయో అలాగే మీలో భయభక్తులు జయించడానికి అదే విధంగా ఇప్పుడు మీకు కూడా ఉపవాస వ్రతాలు నిర్ణయించబడ్డాయి. అని ఖురాన్ గ్రంథంలో ఉంటుంది .రంజాన్ నెల ప్రారంభమైన నాటి నుంచి ముగిసే వరకు ముస్లింలు పగలు నిష్టగా రోజా ఉపవాస దీక్షలను పాటిస్తారు. కేవలం ఆహార పానీయాలను మాత్రమే ఆ రోజా కాదు. సంపూర్ణ నిష్ట నియమాలతో కూడుకున్న జీవన విధానమిది.. తెల్లవారుజామున భోజనం చేసిన తర్వాత ఆ రోజంతా ఉపవాసం ఉండే భక్తులు సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత దీక్షను విరమిస్తారు.. తెల్లవారుజామున తీసుకునే ఆహారాన్ని" సహరీ"అని సాయంత్రం ఉపవాస వ్రత దీక్ష విరమణ లో తీసుకునే ఆహారాన్ని "ఇఫ్తార్ " అని అంటారు. అంటే రంజాన్ నెలలో ప్రతిరోజు సూర్యోదయం కాకముందు నుండి సూర్యాస్తమయం వరకు దాదాపు 13 గంటల పాటు కఠిన ఉపవాస దీక్షను పాటిస్తారు.ఈ ఉపవాస దీక్ష పాటించేవారు అబద్ధం ఆడకుండ ఉంటారు.శారీరిక, మానసిక వాంఛలకు దూరంగా నిగ్రహంతో ఉంటూ దైవ చింతనతో గడుపుతూ ఉంటారు ..ఈ ఉపవాస దీక్ష యొక్క లక్ష్యం మనసులో దైవ భీతి, అల్లా పట్ల నమ్మకం మొదలైన మహోత్సమైన సుగుణాలను పెంపొందింప చేయడమే. రంజాన్ మాసంలో ఉపవాసం దీక్షలను పూర్తి నెల రోజులపాటు పాటించడం అనేది వయోజనులైన. మహిళలకు, పురుష లందరికీ విధిగా సమానంగా నిర్ణయించబడింది. అయితే వృద్ధులు, పిల్లలు వ్యాధిగ్రస్తులు ప్రయాణంలో ఉన్నవారు ఈ దీక్ష చేయకుండా ఉండవచ్చు ..దివ్య ఖురాన్ ఉపవాస ధీక్ష గురించి, రంజాన్ నెలలో విధిని గురించి రంజాన్ నెలలో విధిగా నిరంత ఉపవాసం పాటించాలి. అయితే ఎవరైనా ప్రయాణంలో ఉంటే వ్యాధిగ్రస్తుడైతే వారు ఆ ఉపవాసాలను వేరే రోజులలో పూర్తి చేయాలి. దేవుడు మీకు సౌలభ్యం కలుగ చేయాలని భావిస్తూ ఉన్నాడు కానీ మిమ్మలను ఇబ్బందులలో పడవేయాలని అనుకోవడం లేదు అని ఖురాన్ పేర్కొంటుంది. రంజాన్ అనగానే ఉపవాస దీక్షలో మాత్రమే కాదు. అది మనిషిలోని చెడు భావాన్ని మరియు అధర్మాన్ని ద్వేషాన్ని రూపుమాపేది కూడా.

ఈ మాసంలో పేదవాడికి ఒక పూట నీవు ఆహారం పెడితే నీకు అల్లా అనేక పుణ్యాలు ప్రసాదిస్తాడు. అని ఉద్దేశింపబడింది .అలాగే పవిత్రతకు పరమపద సోపానంగా ముస్లింలు భావించే మాసం ఈ రంజాన్. ఈ రంజాన్ మాసంలో పసిపిల్లల నుంచి పెద్దవారి వరకు హృదయాలు పవిత్ర భావనతో నిండిపోతాయి. మానవాళికి ముక్తి మార్గాన్ని చూపించేందుకు దైవం పంపిన పరమ పవిత్రమైన ఖురాన్ గ్రంథం అవతరించిన మాసమిది. అందుకే ఈ మాసానికి అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంది.